వేసవిలో తాగునీటి సమస్య రానివ్వొద్దు

● జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వేసవి ఆరంభం కావడంతో గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారపాకుల నాగ వేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. వివిధ శాఖల అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఈఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందని, తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యంకు సూచించారు. పైపులైన్ లీకేజీలు, బోర్ల డీఫిల్లింగ్, ఫ్లస్సింగ్, చేతి పంపులు రిపేరు పనులు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పర్య టించి ఎక్కడా ఎలాంటి సమస్య ఉందో గుర్తించి ఆయా గ్రామాల సర్పంచ్‌లతో చర్చించాలన్నారు. నీరు వృథా చేయకుండా పల్లెల్లో ప్రజలకు అవగా హన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఏఈ ఫీల్డ్ వర్క్ సరిగా చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు పెడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్యను పెంచేందుకు అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. మండలానికి ఇద్దరు ఎంఈఓ లను నియమించినా క్షేత్ర స్థాయిలో అవగాహన కలి ్పంచకుండా కార్యాలయానికి పరిమితం కావడం తగదన్నారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయితీ రాజ్ శాఖ కీలకమన్నారు. పనులు చేసినా బిల్లుల విషయంలో జాప్యం చేయరాదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపడాలని జెడ్పీ నుంచి రూ.కోటి నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. ఐసీడీఎస్, పీఆర్ శాఖల మధ్య సమ న్వయం లేక పోవడంతో పనుల్లో జాప్యం చోటు చేసుకుంటుందన్నారు. విద్యతో పాటు వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్‌లను తరచూ పర్యవేక్షించి ప్రజలకు వైద్య సేవలు అందు తున్నాయా లేదా అనే వాటిపై తనిఖీ చేయాలని మెడికల్ ఆఫీసర్ హరిచరణ్‌రెడ్డికి సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రొటోకాల్ ప్రకారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు తప్పక సమాచారం అం దించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఎంపీడీపీ సాయికృష్ణ, ఆర్అండ్‌బీ డీఈ సునీల్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

'గురుకులం' ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డోన్ టౌన్: పట్టణ సమీపంలోని కోట్ల స్టేడియంలో ఉన్న డాక్టర్ బీఆర్ గురుకుల పాఠశాలలో ఐదవ తర గతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో ఈ నెల 23వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9966927600 నంబరును సంప్రదించాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

డోన్ టౌన్: మండలంలోని వెంకటాపురం గ్రామా నికి చెందిన సత్యమ్మ అనారోగ్యానికి గురై హైదరా బాద్‌లో శస్త్ర చికిత్స చేయించుకుంది. ఆమెకు రూ.1.80 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో చెక్కును సోమవారం రాష్ట్ర మీట్ కార్పొ రేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశే ఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు అందజేశారు.

ఆలయాల అభివృద్ధికి కృషి


నూతన ఆలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: బనగానపల్లె నియోజకవర్గంలో ఆల యాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల మం డలం లింగాల గ్రామంలో పురాతన ఆలయాలు శిథి లావస్థకు చేరుకోవడంతో రూ.1.14 కోట్లతో సోమేశ్వర, శ్రీలక్ష్మి చెన్నకేశవ, గణపతి, శ్రీరామ, లిం గమయ్య నాగసుబ్రమణ్వేర ఆలయాల పునర్ని ర్మాణం చేపట్టారు. సోమవారం ఎమ్మెల్యే కాటసాని ఆలయాలను ప్రారంభించగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు కొనసాగాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో మొదటి రోజు గోపూజ, గం గానయనము, గణపతి పూజ, స్వస్తివాచనం, మాతృ కాపూజ, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశస్థాపన, యంత్రమూర్తి అభిషేక అర్చనలు, సుందరకాండ దేవి భాగవత, మహామంగళహారతి, ప్రదోషకాల పూజలు, మూలమంత్ర జపాలు, అంకురార్పణ, తదితర పూజా కార్యక్రమాలు కొనసాగాయి. గ్రామం లోని ఆయా కాలనీలకు చెందిన భక్తులు అధిక సం ఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏర్వ సంజమ్మ, గ్రామ పెద్దలు డీపీ శేషిరెడ్డి, వై.వెంగళరెడ్డి, రాంపుల్లారెడ్డి, బాల వెంకటరెడ్డి, ఆలయ ధర్మకర్త బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏర్వ శేషిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బైరెడ్డి సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ముస్లింలపై బీసీకి కపట ప్రేమ

● ఓట్ల కోసం షాదీఖాన పడగొట్టిన ఘనత ఆయనది
● బహిరంగ క్షమాపణలు చెప్పాలి
● ముస్లిం నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న ముస్లిం పెద్దలు, నాయకులు

కోవెలకుంట్ల: ముస్లింలపై మాజీ ఎమ్మెల్యే బీసీ జనా ర్ధన్‌రెడ్డి కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ముస్లిం మత పెద్దలు మండిపడ్డారు. సోమవారం కమ్యూనిటీ హాలు ఆవరణలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి అత్తార్ జావీద్ ఉసేన్, పట్టణ ముస్లిం మత పెద్దలు నౌషాద్, అల్లా రసూల్, ముస్లిం నాయకులు అక్బర్ బాషా, చాంద్‌బాషా, అమీర్, తదితరులు విలేకరు లతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు బీసీ జనార్ధనరెడ్డి ఎమ్మెల్యేగా ఉండి ముస్లింల కోసం చేసిందేమీ లేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కోవెలకుంట్లలో షాదీఖానను పడగొట్ట డంతోనే ముస్లింలు బీసీకి ఓటుతో బుద్ధి చెప్పా రన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రూ.1.20 కోట్లతో తలపెట్టిన కమ్యూనిటీ హాలు నిర్మాణం 85 శాతం పూర్తయిందన్నారు. త్వరలో రంజాన్ నెల ప్రారంభం, ఎన్నికల కోడ్ దృష్ట్యా ఇటీవల ప్రారంభ ోత్సం చేసినట్లు చెప్పారు. మిగతా పనుల కోసం జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి రూ.22 లక్షల నిధులు కేటాయించారని, త్వరలో పూర్తి చేస్తామని ప్రారంభోత్సవం రోజే ఎమ్మెల్యే చెప్పారన్నారు. ఇవన్నీ తెలుసుకోకుండా బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదివారం కమ్యూనిటీ హాలును సందర్శించి ఖానా, పీనా, సోనాకు మాత్రమే పనికి వస్తుందని ముస్లింల మనో భావాలు దెబ్బతినేలా మాట్లాడటం ఆయన దిగజా రుడు తనానికి నిదర్శనమన్నారు. ముస్లింలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన హయాంలో ముస్లిం కాలనీకి రోడ్లు వేయాలని ముస్లింలు కోరగా పార్టీ కండువాలు కప్పి టీడీపీలో చేర్చుకున్నట్లు ప్రచారం చేసుకున్నార న్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియో జకవర్గ ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్నార న్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణంతోపాటు ముస్లిం మైనార్టీ కాలనీలో గ్రావెల్‌రోడ్లు, బోరు, శ్మశాన వాటి కలో గ్రావెల్ రోడ్లు వేయించారన్నారు. బనగానపల్లె పట్టణంలో రూ.69 లక్షలతో శ్మశానవాటికకు ప్రహరీ ఏర్పాటు చేయించారని, రూ.35 లక్షలతో సొంత నిధులతో మసీదు నిర్మాణం చేపట్టారని, ఈద్గా నిర్మించారని, త్వరలో కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయబోతున్నారని చెప్పారు. సమావేశంలో మార్కె ట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యానారాయణ రెడ్డి, కాంట్రాక్టర్ ఎల్వీ సుధాకర్‌రెడ్డి, అమడాల సర్పంచ్ బాలమద్దిలేటి, ముస్లిం నాయకులు మాలిక్, మహబూబ్‌బాషా, మస్తాన్‌వలి, అమీర్‌బా షా, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసనాయక్, గద్దం వరప్రసాదరెడ్డి, గజ్జెలరెడ్డి పాల్గొన్నారు.

సాదాసీదాగా మున్సిపల్ సమావేశం

డోన్: మున్సిపల్ సర్వసభ్య సమావేశం సోమవారం కమిషనర్ జయరాం అధ్యక్షతన సాదాసీదాగా జరి గింది. రూ.16 కోట్లతో నిర్మించిన ఆధునిక కూరగా యల మార్కెట్‌లో దుకాణాలను మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణయించిన ధరలకు రిజర్వేషన్లు పాటిస్తూ వ్యాపారులకు కేటాయించేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. చదరపు అడుగు ధర ప్రకారం 12 నెలల డిపాజిట్‌ను వ్యాపారుల నుంచి వసూలు చేసేందుకు కౌన్సిల్ తీర్మానించింద న్నారు. శివారు ప్రాంతాలకు రూ.5 లక్షల చొప్పున గ్రావెల్ రోడ్ల నిర్మాణాల కోసం నిధులు కేటాయిం చినట్లు చెప్పారు. సమా వేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కోట్రికె హరికిష న్, జాకీర్‌హుసేన్, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, డీఈ రసూల్, ఏఈ సురేష్‌లతో పాటు శానిటరీ ఇన్ స్పెక్టర్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం

బేతంచెర్ల: స్థానిక అమ్మవారిశాలలో సోమవారం ఆర్య వైశ్య సంఘం మండల నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఆర్యవైశ్య మహాసభ మాజీ కార్య దర్శి ఇల్లూరు లక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రథమ అధ్యక్షులు భవనాషి నాగ మహేష్ హాజరై సం ఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కందగడ్డల జనార్ధన్, మారం విష్ణు, కోశాధికారి అనుముల సుధీ ర్‌కుమార్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కందగడ్డల మోహన్ రావు, ఆర్యవైశ్యులు రామూర్తి, శేషామోహన్, బళ్లాని సూర్య, రాజు, మద్దిలేటిస్వామి పాల్గొన్నారు.


నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు

సంక్షిప్తం

ఇద్దరికి గాయాలు

డోన్ రూరల్: మండల పరిధిలోని తాటిమాన్ కొత్తూరు వద్ద సోమవారం లారీ-కారుని ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయపడ్డారు. అనంతపురం జిల్లాకు చెందిన సంతోష్, రేవలి గిద్దలూరుకు వెళ్తుండగా తాటిమాన్ కొత్తూరు వద్ద లారీ ఢీంది. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని అంబులెన్స్‌లో డోన్ ప్రభుత్వం అసుపత్రికి తరలించారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

డోన్ రూరల్: మద్యం తాగి వాహనాలు నడపటం నేరమని సివిల్ కోర్టు జడ్జి తంగమణి వాహనదా రులకు సూచించారు. పాతబస్టాండ్‌లో సోమవారం ఆర్టీఓ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డుభద్రతా వారోత్సవాల్లో జడ్జి తంగమణి మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాజీ జయంతి

డోన్ టౌన్: ఛత్రపతి శివాజీ జయంతిని మరాఠీలు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణానికి చెం దిన మరాఠీ సంఘీయులు నాగార్జునరావు, ఎల్లో జీరావ్, నాగేంద్రరాయ్, రాజేశ్వరరావు, గౌతమ్, కృష్ణారావు, మధుసూదనరావు, గంగాధర్ తది తరుల సోమవారం శివాజీ చిత్ర పటాన్ని పురవీ ధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.

పల్లకీ సేవ

బనగానపల్లె రూరల్: మండలంలోని యాగంటి క్షేత్రంలో ఉమామహేశ్వరస్వామి పల్లకీ సేవను సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట

అవుకు: మండల కేంద్రంలోని బుడగజంగాల కాలనీలో నాగుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులుగా బుడగజంగాల కాలనీ వాసులు నిష్ఠతో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాన్ని నిర్వహించారు. చివరి రోజు పండితుల చేత ప్రత్యేక పూజలు చేసి నాగుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నే శ్వర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

టంగుటూరు గ్రామంలో..

బనగానపల్లె రూరల్: మండలంలోని టం గుటూరు గ్రామంలో గ్రామానికి చెందిన ఎన్ ఆర్ఐ కొమ్మిరెడ్డి జగదీశ్వరరెడ్డి, భారతి దంపతుల సహకారంతో పునర్నిర్మించిన విఘ్నేశ్వరస్వామి ఆలయ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

శిక్షణ

డోన్ టౌన్: ప్రత్యేక విద్య కలిగిన వారికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్చి 7 నుంచి మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండా ప్రతాప్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 8886230025, 9441642035 నంబర్లను సంప్ర దించాలన్నారు.

వలంటీర్లకు సన్మానం

కొలిమిగుండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం వలంటీర్లకు సత్కార కార్య క్రమం ఏర్పాటు చేశారు. సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వలంటీర్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుళరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మం డల అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, ఎంఎల్ఓ బత్తుల మల్లేష్, సర్పంచ్‌లు గుర్విరెడ్డి, కొండయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


వలంటీర్ రాజగోపాల్‌ను సన్మానిస్తున్న కాటసాని ఓబుళరెడ్డి

నేడు 'వలంటీర్లకు అభినందన'

ప్యాపిలి: ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ సాయిమనోహర్ సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. సేవావజ్ర అవార్డుకు ఎంపికైన ఎరుకల శ్రీకన్య, మనోహర్‌నాయుడు, సేవారత్న అవార్డుకు ఎంపికైన కుమ్మరి రేణుక, తోట జ్యోతి, డేరంగుల రవీంద్ర, వెంకటరమణ, హరిక్రిష్ణ తదిత రులను సన్మానించనున్నట్లు తెలిపారు.

అవుకులో..

అవుకు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ భవనంలో మంగళవారం వలంటీర్ల అభినంద కార్యక్రమం ఉం టుందని ఎంపీడీఓ అన్నారెడ్డి మల్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై.. వలంటీర్లను సత్కరిస్తారన్నారు.

22న మెగా వైద్య శిబిరం

కొలిమిగుండ్ల: పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 22న స్థానిక షిర్డీసాయి ఫంక్షన్ హాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు ట్రస్ట్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి సోమవారం తెలిపారు. నంద్యాల శాంతిరాం హాస్పి టల్ వైద్యులు పాల్గొని సాధారణ వ్యాధులు, బీపీ, షుగర్ తదితర వాటికి వైద్య పరీక్షలు చేసి మం దులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మండల ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సరుకులు సక్రమంగా పంపిణీ చేయండి

బేతంచెర్ల: ప్రజలకు రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ జీవన్‌చంద్రశేఖర్ ఎండీయూలకు సూచించారు. తహసీల్దార్ జీవన్ చంద్రశేఖర్‌ను ఎండీయూలు రామనాయుడు, మహేంద్రారెడ్డి, మోహన్, ఆలీబాబా, సురేంద్ర, బాషా మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు.

ఆర్థిక సాయం

బేతంచెర్ల: విజయ డెయిరీకి పాలు పోసే రైతు కుటుంబానికి డెయిరీ సోమవారం ఆర్థిక సాయం అందించింది. మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామానికి చెందిన మునగాల బాలగురెడ్డి, లక్ష్మి కాంతమ్మ దంపతుల కుమార్తె వినీలకు ఇటీవల వివాహమైంది. కల్యాణమస్తు కింద డెయిరీ తరపున వినీల కుటుంబానికి గ్రామ సొసైటీ అధ్యక్షుడు నాగబ్రహ్మయ్య ఆచారి రూ.5 వేల నగ దును అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు హేమలత పాల్గొన్నారు.

ఐదేళ్ల జైలు శిక్ష

బనగానపల్లె రూరల్: మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన గోవర్ధన్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.3,500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించినట్లు ఎస్ఐ తిరుపాల్ సోమవారం తెలి పారు. పలుకూరు గ్రామానికి చెందిన వివాహితపై భర్త లేని సమయంలో ఇంట్లోకి వెళ్లి, కోరిక తీర్చమని బలవంతం చేశాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో వైర్‌తో గొంతు బిగించి హత్య చేసేందుకు యత్నిం చాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నందివర్గం పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశారు. నంద్యాల 2వ అదనపు జిల్లా జడ్జి విచారించి.. నేరం నిజమని తేలడం తో నిందితుడికి జైలు, జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.


జైలు శిక్ష పడిన ముద్దాయి గోవర్ధన్

విద్యుత్ ఉదయమే సరఫరా చేయాలి

బేతంచెర్ల: మండలంలోని రంగాపురం గ్రామాల పరిధిలోని బోరుబావులకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు కోరారు. సోమవారం రైతులతో కలిసి ఏడీ మధుసూదన్‌రెడ్డికి ఆయన వినతి పత్రం అందజేశారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

బనగానపల్లె: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆయన స్వగృహంలో సోమవారం ముస్లింలు కలి శారు. తెలుగుపేటలో మసీద్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరారు. స్పందించిన ఆయన అదే ప్రాంతంలో ప్రభుత్వ స్థలం ఉండటం తో మసీదు నిర్మాణానికి కేటాయించారు. కాగా స్థలం సమీపంలోనే మరో రెండు సెంట్ల స్థలాన్ని బడేసా మసీదుకు విరాళమిచారు. ఈమేరకు ఎమ్మెలే కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, దాత బడేసాను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, పార్టీ మైనార్టీ సెల్ నాయ కులు పెద్దన్న, ఎస్ఎండీ నజీర్, ఖాజావలి, షేక్షావ లి, షేక్‌హుస్సేన్ హమీద్, నజీర్, తెలుగు మద్దయ్య, బాషా పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కాటసానికి కృతజ్ఞతలు తెలుపుతున్న ముస్లింలు

జగనన్న పాలనలోనే అభివృద్ధి

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలుకూ రులో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాల యం, రూ.23.40 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.1.48 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, పారిశ్రామికవేత్తలు ఎస్ వెంకట్రామిరెడ్డి, దస్తగిరిరెడ్డి, జిల్లెల్ల రామేశ్వర రెడ్డి, గుండం భాస్కర్‌రెడ్డి, గుండం నాగార్జున రెడ్డి, గుండం సురేంద్రారెడ్డి, సర్పంచ్ సుమలత తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

పోస్టాఫీసు సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

డోన్ టౌన్: పోస్టాఫీసులో అందుతున్న సేవలను ప్రజలకు వివరించాలని పోస్టల్‌శాఖ కర్నూలు సూప రింటెండెంట్ విజయజ్యోతి సూచించారు. సోమవారం ఆమె స్థానిక పోస్టాఫీసును తనిఖీ చేశారు. అనంతరం పోస్ట్‌మాస్టర్లతో సమావేశమై, పలు సూచనలు చేశారు. సమావేశంలో డోన్ పోస్టాఫీసు బ్రాంచ్ మేనేజర్ పద్మావతి ఉన్నారు.


ఉద్యోగులకు సూచనలిస్తున్న సూపరింటెండెంట్ విజయజ్యోతి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ

బనగానపల్లె రూరల్: మండలంలోని నం దివర్గం జెడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి టి.భరత్ రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికై నట్లు ఇన్‌చార్జీ హెచ్ఎం ప్రసాదరావు సోమవారం తెలిపారు. ఈ నెల 11, 12 తేదీ లలో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ప్రదర్శనలో భరత్ ప్రదర్శించిన భూగర్భ కేబుల్ విధానం ప్రాజెక్టు ఉత్తమ కేటగిరి కింద రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. త్వరలో చిత్తూరు జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రద ర్శలో భరత్ పాల్గొంటారన్నారు.


టి.భరత్

డాక్యుమెంట్స్ పోయినవి

రిజిస్ట్రేషన్ పత్రాలు మిస్సయినవి: మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి లేట్ మెట్టు రామకృష్ణ రెడ్డి, మెట్టుపల్లి గ్రామం, ప్యాపిలి మండలం, నంద్యాల జిల్లా. రిజిస్ట్రేషన్ నెం. 732/2022 సర్వే నెం. 561కు సంబంధించి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు మిస్సింగ్ అయినవి. ఈ పత్రాలు దొరికిన వారు క్రింది నెం.కు సంప్రదించగలరు.

సెల్: 99899 33421

క్లుప్తంగా

ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బేతంచెర్ల: మండల పరిధిలోని హెచ్ కొట్టాల గ్రామ సమీపంలో వెలసిన ముచ్చట్ల భ్రమ రాంభ, మల్లికార్జునస్వామి ఆలయంలో మాఘమాసం సోమవారం సందర్భంగా శివమాలధారులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముచ్చట్ల భ్రమరాం భ, మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం, పం చామృతాభిషేకం, కుంకుమార్చన, మహామం గళహారతి నిర్వహించారు. ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాధ్యతల స్వీకరణ

సంజామల: స్థానిక తహసీల్దా ర్‌గా జ్యోతిరత్న కుమారి సోమవారం బాధ్యతలు స్వీక రించారు. ఎన్ని కల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో ఇక్కడి తహసీల్దార్ మల్లికార్జునరావు చిత్తూరు జిల్లాకు వెళ్లడంతో ఆయన స్థానంలో నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీసులో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న జ్యోతిరత్నకుమారిని అధికారులు నియమిం చారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు చేపట్టారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న జ్యోతి రత్నకుమారి

బాధిత కుటుంబానికి సంతాపం


ఈసుంబాషా మృతదేహంపై పూలమాల వేస్తున్న ఎంపీపీ, నాయకులు

బేతంచెర్ల: మండల పరిధిలోని గూటుపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త హవల్దార్ ఈసుం బాషా(31) ఆదివారం రాత్రి గుండెపోటుకు గురై మృతిచెందాడు. సమా చారం తెలుసుకున్న ఎంపీపీ బుగ్గన నాగభూ షణం రెడ్డి, ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు ముర్తుజావలి, ఖాజా, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ తదిత రులు హవల్దార్ ఈసుంబాషా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, సంతాపం ప్రకటించారు. అనంతరం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబ సభ్యులకు రూ.50 వేల నగదును అందజేశారు.

మద్దిలేటయ్య క్షేత్రం అభివృద్ధికి విరాళం


లక్ష విరాళాన్ని ఆలయ సిబ్బందికి అందజేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మద్దిలేటి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు రూ.1.50 లక్షల విరాళం అందజేసినట్లు ఉప కమిషనర్, ఆలయ ఈఓ రామాంజనేయులు, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు. వెల్దుర్తి మండలం చాటకొండ ఎల్ల శివరామమద్దయ్య జ్ఞాపకార్థం ఆయన భార్య జయలక్ష్మి రూ.1 లక్ష, కర్నూలు పట్టణం బాలాజీ నగర్ చెందిన తిమ్మారెడ్డి కుమారుడు పురుషోత్తంరెడ్డి రూ.50 వేలు విరాళంగా అంద జేశారు. దాతలను స్వామి, అమ్మవార్ల ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి పట్టు వస్త్రంతో సత్కరించారు.

అక్రమ మద్యం కేసులో వ్యక్తి అరెస్టు


నిందితుడిని అరెస్టు చూపుతున్న సెబ్ పోలీసులు

డోన్ రూరల్: పట్టణంలోని రైల్వే గేట్ వద్ద అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న వడ్డె సోమశేఖర్‌ను సోమవారం అరెస్టు చేసినట్లు జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రామోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక సెబ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కర్ణా టక నుంచి డోన్‌కు రైలులో మద్యం తీసుకొ స్తుండగా అరెస్టు చేశామన్నారు. అతని నుం చి రూ.25 వేల విలువ చేసే 480 ఒరిజినల్ చాయిస్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేస కున్నామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు. సమా వేశంలో సెబ్ సీఐ జయనాథ్‌రెడ్డి, ఏఎస్ఐ సోమశేఖర్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.